క్లుప్తంగా

నేరాల కట్టడికి చర్యలు



వన్‌టౌన్ సీఐ తిమ్మారెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : స్టేషన్ పరిధిలో నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటామని సీఐ తిమ్మారెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ నూతన సీఐగా ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. 2007 బ్యాచ్‌కు చెందిన సీఐ ఎం తిమ్మారెడ్డి అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తూ బదిలీపై ప్రొద్దుటూరుకు వచ్చారు. ఆయన జిల్లాలో తొండూరు, ఖాజీపేట, బద్వేల్, చిట్వేలిలో పని చేశారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ రామకృష్ణారెడ్డి కడప రిమ్స్‌కు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న సీఐని ఎస్ఐలు సంజీవరెడ్డి, శ్రీనివాసులు, నాగకీర్తన, స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

బాధ్యతల స్వీకరణ



సీఐ వంశీధర్

ఖాజీపేట : ఖాజీపేట సీఐగా వంశీధర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఖాజీపేటలో సీఐగా ఉన్న మోహన్ ఇటీవల బదిలీపై కడప వీఆర్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో నంద్యాలలో సైబర్ క్రైంలో పని చేస్తున్న వంశీధర్‌ను ఖాజీపేటకు బదిలీ చేశారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

బ్రహ్మంగారిమఠం : మండలంలో మల్లేపల్లె, బి.,మఠం, నందిపల్లె గ్రామాల్లో ఉన్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో గురువారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శివన్న, పోరుమామిళ్ల వ్యవసాయశాఖ సహాయక సంచాలకులు ఎం.మురళీధర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే అమ్మాలని నిర్వాహకులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, విజిలెన్స్ హెడ్‌కానిస్టేబుల్ మహమ్మద్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వండి



సర్పంచ్ సుధాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడంతో పండుగ పూట పస్తులు ఉన్నారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు. గురువారం పంచాయతీ కార్మికులతో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరారు. అనంతరం సర్పంచ్ సుధాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు కేశవ, సఫా, పీరయ్య పాల్గొన్నారు.

జీతం అందక వేదన

పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీలో పని చేస్తున్న ఆశా కార్యకర్త రజినమ్మ జూలై వేతనం రూ.10 వేలు అందక పోవడంతో ఆమె ఆవేదన వ్యక్తం చేస్తోంది. గురువారం ఆమె మాట్లాడుతూ తనకు రావాల్సిన వేతనం వేరొకరి అకౌంటులో పడినట్లు తెలిసిందని, దీనిపై అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పేర్కొంది. ఈ విషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ రజినమ్మకు న్యాయం చేస్తామన్నారు.

బీమా చేయించుకోవాలి

కాశినాయన : రైతులు సాగు చేసిన పంటలకు ఈనెల 31లోపు బీమా చేయించుకోవాలని ఏఓ చంద్రమోహన్, ఏఈఓ రవి తెలిపారు. గురువారం వడ్డమాను, చిన్నాయపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వీఏఏ హర్షవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం

ప్రొద్దుటూరు : మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం అవుతాయని పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. మండలంలోని గోపవరం వద్ద ఉన్న పశువైద్య కళాశాలలో గురువారం నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాలను వాడకూడదని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇందిర, డాక్టర్ గాయత్రి, డాక్టర్ జీవన, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం పరిశీలన

కలసపాడు : స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శైలజ గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో వార్డెన్ సుహాసిని, సీహెచ్ఓ వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ఏఎన్ఎంలు లక్ష్మీదేవి, జసింత, ఆశాలు పాల్గొన్నారు.

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

- ఘనంగా వినాయక చవితి
- భక్తిశ్రద్ధలతో పూజలు
- వాడవాడలా కొలువు దీరిన గణనాథులు



బి.కోడూరు : మేకవారిపల్లెలో పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు



గోపవరం : రాచాయపేటలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ప్రొద్దుటూరు కల్చరల్ : 'దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా.. దీవించయ్యా.. దేవా' అంటూ భక్తులు వేడుకున్నారు. బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరు, వాడా వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వివిధ రూపాల్లో కొలువైన ఏకదంతుని విగ్రహాలను భక్తులు ఆసక్తిగా తిలకించి, శరణు వేడారు. కొన్ని విగ్రహాల వద్ద భక్తిగీతాల పోటీలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్థానిక అగస్త్యేశ్వరాలయంలో 49వ గణపతి ఉత్సవాల సందర్భంగా ఆపరేషన్ సింధూర్ పంచముఖ విజయ గణపతిని చేతిలో జాతీయ జెండాతో కొలువుదీర్చారు. తులాభారం నిర్వహించి స్వామికి ప్రసాదాన్ని నివేదించారు. మిట్టమడి వీధిలోయువ తరంగం వినాయక కమిటీ వారు అమ్మవారి స్వరూప గణపతి, మోడంపల్లెలో పర్యావరణ గణపతి, కొత్రపాడు రోడ్డులో కాటన్, ఆయిల్ మర్చంట్స్ అసోసియేషన్ వారు అశ్వ గణపతి, మనోజీరావు వీధిలో విష్ణు గణపతి, బొల్లవరంలోని మహర్షి స్కూల్ వీధిలో బొల్లవరం యూత్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో నంది వాహన గణపతి, దొరసానిపల్లె రోడ్డులో నెమలి వాహన గణపతితో పాటు పలు ప్రాంతాల్లో పార్వతీ పుత్రున్ని శివ గణపతి, బొజ్జగణపతి, వెంకటేశ్వర గణపతి, పార్వతీపుత్ర గణపతి, పర్యావరణ గణపతి తదితర రూపాల్లో కొలువు దీర్చారు. 3, 5, 7, 9 రోజుల పాటు పూజలు చేసి నిమజ్జనానికి తరలించనున్నారు.

1116 దీపాలతో దీపోత్సవం

ప్రొద్దుటూరు : స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో గురువారం 1116 దీపాలతో వినాయకుడి దీపోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రథమ దీపాన్ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కలసి 1116 దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీశంకర్, వైస్ ప్రిన్సిపాల్ శారద భవాని, హెచ్ఓడీలు గంగాభవాని, రెడ్డమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయకుడికి పూజలు చేసిన వైస్ చైర్మన్

ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం పంచాయతీ యానాది కాలనీలో వినాయకుడి విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వెంకట్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ద్వార్షల గురునాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ ఎంవీఆర్ జ్ఞాపకార్థం 25 విగ్రహాలు ఏర్పాటు

ప్రొద్దుటూరు రూరల్ : మండలంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు 25 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. అమృతానగర్‌లో 15, మిగిలిన గ్రామాల్లో 10 విగ్రహాలు ఏర్పాటు చేశారు. తొలి పూజ కార్యక్రమంలో ఎంవీఆర్ కోడలు, మాజీ సర్పంచ్ మల్లేల ఉమ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెట్లు సుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఇల్లూరు శివశంకర్ మాదిగ, అక్బర్ బాషా, సుబ్బరాయుడు, ఓబులేసు, గురు భాస్కర్, బద్రి, మౌనిక శిల్పా అధినేత పోతుబోయిన రామారావు, కానపల్లె సూరి, చిన్న పుల్లయ్య, ప్రతాప్‌రెడ్డి, నాగార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెం : వినాయకునికి పత్తెర, వెలగపండు, ఉండ్రాళ్లు, చెరకు గడలు, పండ్లు, నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించారు. విఘ్నాలు రాకుండా అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలని, భవిష్యత్ బాగుండాలని గణనాథున్ని వేడుకున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 80 విగ్రహాలు కొలువు తీరాయి. ఎటువంటి గొడవలు చేసుకోవద్దని ఎస్ఐ కత్తి వెంకటరమణ కమిటీ సభ్యులకు సూచించారు.

జై జై గణేశా..

బద్వేలు అర్బన్ : బద్వేలులో జై జై గణేశా.. జై కొడతా గణేశా అంటూ ఉత్సవాలు ఉత్సాహంగా జరుపుకొన్నారు. పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి, వినాయకనగర్, రాధాకృష్ణనగర్, గాంధీనగర్, సురేంద్రనగర్, సిద్దవటం రోడ్డులోని ఎన్‌జీవో కాలనీ, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, శివానగర్, ఆంజనేయనగర్, విద్యానగర్, గాండ్లవీధి, అమ్మవారిశాలవీధి, కోటవీధి, మిద్దెలవారిపాళెం, నెల్లూరు రోడ్డులోని సుమో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్, అశోక్ నగర్, రూపరాంపేట, రజకవీధి, దూదేకులవీధి, అబ్బరాతివీధి, దర్గావీధి, కొండారెడ్డివీధి, రామాంజనేయనగర్‌లో భారీ వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆయా వీధులలోని మండపాల వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివానగర్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

గోపవరం : మండలంలో గురువారం గణనాథుని మండపాల వద్ద కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు

కాశినాయన : మండల పరిధిలోని గ్రామాల్లో 58 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవకపోవడంతో గణనాథులను నిమజ్జనం చేసేందుకు నీళ్ల కరువయ్యాయి. ఈ నేపథ్యంలో మండలంలోని వరికుంట్ల గ్రామస్తులు గణేష్ నిమజ్జనం కోసం కుంటలో జేసీబీతో గుంత తవ్వి బోరుబావి నుంచి మోటారు ద్వారా నీటిని నింపుతున్నారు. గత 15 రోజుల నుంచి జిల్లాలో వర్షాలు కుస్తున్నా కాశినాయన మండలంలో గుంతల్లో కూడా నీరు చేరడం లేదు. 'విఘ్నేశ్వర నిమజ్జనం చేసేందుకైనా వర్షం కురుపించు తండ్రీ'.. అని పలు గ్రామాల ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు.

బి.కోడూరు : మండలంలో సుమారు 50 పైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో రెండు రోజుల పాటు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కలసపాడు : మండలంలో అత్యధికంగా ఎగువ రామాపురం, కలసపాడులో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా కోలాటాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

దీపాలతో ప్రదర్శన

పోరుమామిళ్ల : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించారు. శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం దగ్గర నుంచి ఆర్యవైశ్య మహిళలు దీపాలతో ఊరేగింపుగా అమ్మవారిశాలలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్దకు వేళ్లారు. అక్కడ దీపాలతో స్వామికి అలంకారం చేశారు.

అట్లూరు : మండల పరిధిలో 72 వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు. మండపాల వద్ద ఏర్పాట్లను ఎస్ఐ రామకృష్ణ పరిశీలించారు.

అన్నదాన కార్యక్రమాలు

మైదుకూరు : పట్టణంలోని రాయల కూడలి వద్ద ఏర్పాటు చేసిన మండపంలో శ్రీమహావిష్ణువు దశావతారాల విగ్రహాల మధ్యన భారీ వినాయక ప్రతిమను నెలకొల్పారు. స్థానిక ఆకుల వీధిలో పర్యావరణహితంగా మట్టి వినాయక ప్రతిమను ఏర్పాటు చేసి అందరి అభినందనలు అందుకున్నారు. పలు చోట్ల స్వామి వారి వద్ద ఉంచిన లడ్డూలను వేలం వేశారు. స్థానిక పాత ఊరులోని గ్రామ దేవత పెద్దమ్మ తల్లి వద్ద వినాయకుని లడ్డూను శీలం మిద్దెవాళ్ల పవన్ రూ.2.60 లక్షలకు వేలంలో పాడి దక్కించుకున్నారు. స్థానిక ఆకుల వీధిలో బుధవారం నుంచి ఐదు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వాహకులు ప్రకటించారు. సాయినాథపురంలో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఎస్ఆర్‌వైటీ 6వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మానవత్వం సేవా సమితి అధ్యక్షుడు తప్పెట శశిధర్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు.

చాపాడు : మండలంలోని ప్రతి గ్రామంలో గణేషుడి విగ్రహాలను నిలబెట్టారు. ప్రతి చోటా తెల్లవారుజామున 5 గంటల నుంచి స్వామి వారి సన్నిధిలో నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సిద్దారెడ్డిపల్లెలో లడ్డూ వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన కామా చెన్నకృష్ణారెడ్డి రూ.23 వేలకు దక్కించుకున్నాడు. అలాగే గ్రామంలో చదువులో రాణిస్తున్న పలువురు విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించి కుందూనదిలో నిమజ్జనం చేశారు.

33 వేలకు లడ్డూ వేలం

ఖాజీపేట : మండలంలో మొత్తం 141 లంబోదరుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు. గురువారం 14 విగ్రహాలు నిమజ్జనం చేశారు. బీసీ కాలనీలో వేలం పాటలో వినాయకుడి లడ్డూను రజనీకాంత్‌రెడ్డి 33 వేలకు దక్కించుకున్నారు. నిమజ్జనం రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ వంశీధర్ తెలిపారు.



ప్రొద్దుటూరు కల్చరల్ : శివాలయంలో జాతీయ జెండాతో ఆపరేషన్ సింధూర్ విజయగణపతి



ప్రొద్దుటూరు కల్చరల్ : మిట్టమడి వీధిలో ఏకదంతుడు



ప్రొద్దుటూరు కల్చరల్ : బొల్లవరం మహర్షి స్కూల్ వీధిలో నంది వాహన గణపతి



కాశినాయన : వరికుంట్లలో ప్రత్యేక అలంకరణలో గణనాథుడు



కలసపాడు : సిద్ధమూర్తిపల్లెలో కొలువు దీరిన గణనాథుడు



ఖాజీపేట : లంబోదరుడి లడ్డూ దక్కించుకున్న రజనీకాంత్‌రెడ్డి దంపతులు



మైదుకూరులోని రాయల కూడలి వద్ద ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం



రాజుపాళెం: పూజలందుకుంటున్న గణనాథుడు



చాపాడు : సిద్దారెడ్డిపల్లెలో వినాయకుడి నిమజ్జన గ్రామోత్సవ వేడుకలు



అట్లూరు: వినాయక విగ్రహాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ



ప్రొద్దుటూరు : మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డిని సత్కరిస్తున్న నిర్వాహకులు



ప్రొద్దుటూరు రూరల్ : వినాయక విగ్రహం వద్ద పూజా కార్యక్రమంలో మల్లేల ఉమ



బద్వేలు అర్బన్ : విద్యానగర్‌లో పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, నిర్వాహకులు



పోరుమామిళ్ల: దీపాలతో ఆర్యవైశ్య మహిళల ఊరేగింపు

పిల్లలందరూ బడిలో ఉండాలి

బద్వేలు అర్బన్ : బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని మండల విద్యాశాఖాధికారి ప్రమీల పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వీరపల్లి పంచాయతీ వెంకటాద్రినగర్, రామాంజనేయనగర్ ఎస్టీకాలనీలలో బడి మానివేసిన నలుగురు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనూష, జెడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



తహసీల్దార్ మనోహర్‌రెడ్డి

రాజుపాళెం : మండలంలోని ప్రజలకు, రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానని తహసీల్దార్ జె.మనోహర్‌రెడ్డి తెలిపారు. రాజుపాళెం మండల తహసీల్దార్‌గా గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు. రాజుపాళెం డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న మనోహర్‌రెడ్డికి తహసీల్దార్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ వెంకటేశ్వర్లు గత నెలలో పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జి తహసీల్దార్‌గా ప్రొద్దుటూరు తహసీల్దార్ గంగయ్య విధులు నిర్వహించారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మనోహర్‌రెడ్డిని ఆర్ఐ హుస్సేన్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మస్తాన్‌వల్లి, సర్వేయర్ విజయభాస్కర్, వీఆర్ఓలు, సచివాలయ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం

ప్రొద్దుటూరు : స్మార్ట్ మీటర్లతో ప్రజలపై కూటమి ప్రభుత్వం భారం మోపుతోందని సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు ప్రతిజ్ఞ చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ హైదరాబాద్ బషీర్‌భాగ్ వద్ద 2000 ఆగస్టు 28న విద్యుత్ చార్జీల పెంపుపై జరిగిన ఆందోళనలో ముగ్గురు అమరులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు పక్కీరయ్య, చెన్నారెడ్డి, నారాయణ, సీఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయ్‌కుమార్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విశ్వనాథ్, రవితేజ, చార్లెస్, శీను, ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్, గోపాల్, పీఎల్‌టీయూ నాయకుడు రాజు, ఐద్వా నాయకురాలు సర్వేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరులకు నివాళి

స్థానిక పుట్టపర్తి సర్కిల్‌లో గురువారం బషీర్‌భాగ్‌లో విద్యుత్ వ్యవస్థ ప్రైవేటీకరణపై జరిగిన ఆందోళనలో అమరులైన వారికి సీపీఐ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పి.సుబ్బరాయుడు, మాజీ కార్యదర్శి ధనిరెడ్డి శివారెడ్డి, సీపీఐ ఏరియా సమితి సభ్యులు చంద్రశేఖర్, ప్రమీల్, హరి, నరసింహా, మీరావలి, చైతన్య, మధు తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించకపోతే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరశేఖర్, సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు చిన్ని, సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.చంద్రశేఖర్ పేర్కొన్నారు. విద్యుత్ అమరవీరులకు స్థానిక నెల్లూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు, పట్టణ నాయకులు పి.వి.రమణ, నాగరాజు, వెంకటరమణ, నాగేశం, ప్రభాకర్, విజయమ్మ, సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు మస్తాన్‌షరీఫ్, ఖైరున్‌బీ, రాయప్ప, ఆదిల్, మోక్షమ్మ, సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు అనిల్, బాబు, రామరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న సీపీఎం నాయకులు

ఘనంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కాశినాయన : వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అభిమానులకు తినిపిస్తున్న విశ్వనాథరెడ్డి



బద్వేలు అర్బన్ : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బ్రహ్మంగారిమఠం : వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో వైఎస్ఆర్‌సీపీ నాయకులు

బద్వేలు అర్బన్ : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక నెల్లూరు రోడ్డులోని చైర్మన్ వ్యక్తిగత కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్.వి.సాయిక్రిష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు పుత్తాశ్రీరాములు, నాగంసుబ్బారెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు చెన్నకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, వివేక్‌రెడ్డి, రఘురామిరెడ్డి, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, యువజన విభాగం మాజీ నియోజకవర్గ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బాలమ్మ వృద్ధాశ్రమం, సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలమ్మ వృద్ధాశ్రమంలో కేక్‌ను కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : బి.మఠంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక యోగివేమారెడ్డి అన్నదాన కల్యాణ మండపంలో కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ మనోహరాచారి, వార్డు మెంబర్ నాగార్జుననాయుడు, వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, యత్తపు సుబ్బారెడ్డి, నాయకులు బద్దెల శ్యాంసుదర్‌రెడ్డి, సోమయ్య, సుబ్బరాజా, గురవిరెడ్డి, రజక సంఘం నాయకుడు గురుమూర్తి, పెసల శంకర్‌రెడ్డి, సిద్దారెడ్డి, ఎల్.శ్రీనివాసులరెడ్డి, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

ఖాజీపేట : త్రిపురవరం గ్రామంలో వినోద్‌కుమార్‌రెడ్డి 40 కేజీల భారీ కేక్ ఏర్పాటు చేశారు. ఈ కేక్‌ను వైఎస్ఆర్‌సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ పీపీ రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి కట్ చేసి పంచిపెట్టారు. నాగసానిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సుధాకర్ యాదవ్ భారీ కేక్ ఏర్పాటు చేశారు.

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

బద్వేలు అర్బన్ : గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని బద్వేలు తహసీల్దారు డి.ఉదయభాస్కర్ రాజు, అర్బన్ సీఐ ఎస్.లింగప్ప కోరారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖల అధికారులు, ఆయా ఉత్సవ కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ డీఈ సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

కలసపాడు : మండలంలో నిర్వహించే వినాయక నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని పోరుమామిళ్ల సీఐ డి.శ్రీనివాసులు, స్థానిక ఎస్ఐ తిమోతి పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిమజ్జనం వెంట డీజేలకు అనుమతి లేదన్నారు.

అపశ్రుతి జరగకూడదు

అట్లూరు : వినామక నిమజ్జనాలలో ఎక్కడ కూడా అపశ్రుతి జరగకుండా పర్యవేక్షించాలని బద్వేలు రూరల్ సీఐ కృష్ణయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని వేమలూరు దగ్గర సగిలేరు వంతెనను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ రామకృష్ణ, ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంసాగర్‌లో గౌరీ పుత్రుడి నిమజ్జనం



బద్వేలు అర్బన్ : ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలిస్తున్న తహసీల్దారు, సీఐ

బ్రహ్మంగారిమఠం : బి.మఠంలో వరుణ్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఘననాథుని నిమజ్జనం గురువారం సాయంత్రం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఈవీ రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.